

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
పోలవరం(రంపచోడవరం)జిల్లా

గురువారం,26 ఫిబ్రవరి 2026 | 8 పేజీలు





# కాకినాడ పిసిబిలో..

## 'ఈ'శ్వరుడి మాయాజాలం..

- అధికారి వింటే 'కవరు'.. వినకపోతే 'ఫిర్యాదు'!
- 4 రెగ్యులర్.. 22 అవుట్‌సోర్సింగ్.. అంతా 'ఈ'యన కనుసన్నల్లోనే!
- ఆకస్మిక తనిఖీల ముందే లీక్.. ఫ్యాక్టరీలతో అపవిత్ర బంధం!
- అధికారులను శాసిస్తున్న 15 ఏళ్ల 'అనుభవం'.. లొంగకపోతే ఫిర్యాదుల అస్త్రం!
- విజయవాడ హెచ్‌ఓడికి పక్కా ఆధారాలతో ఫిర్యాదు..



ఔట్‌సోర్సింగ్ అక్రమాలపై హెచ్‌వోడీకి ఫిర్యాదు పత్రం

కాకినాడ పాల్యూషన్ కంట్రోల్ బోర్డులో ఒక అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి చేస్తున్న 15 ఏళ్ల అక్రమ దందా ఇది.చేతిలో అధికారం లేకపోయినా.. కొంత మంది సిబ్బందిని వెంటేసుకుని అధికారులనే భయపెడుతూ ఆఫీసును తన గుప్పిట్లో పెట్టుకున్నాడు. చెప్పినట్టు వింటే 'మామూళ్ల' కవర్లు ఇస్తాడు.. వినకపోతే పై అధికారులకు అబద్ధపు ఫిర్యాదులు చేస్తూ వేధిస్తాడు. పర్యావరణాన్ని కాపాడాల్సిన చోట ఫ్యాక్టరీ యజమానులతో చేతులు కలిపి గాలి, నీరు కలుషితం కావడానికి కారణమవుతున్నాడు. ఫోన్ పేలు, బ్యాంక్ అకౌంట్లతో సాగుతున్న ఈయన అవినీతి భాగోతంపై ఇప్పుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందింది. ప్రజా ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆ 'మాయావి' అక్రమ లీలలపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో ప్రత్యేక కథనం

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..



అధికారం లేకున్నా...అంతా నా ఇష్టమే!

# లక్ష్యాలకు అనుగుణంగా

## కెపిఐ అప్‌డేట్ చేయాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** విజన్ యాక్షన్ ప్లాన్ కోసం నిర్దేశించిన కీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కెపిఐ) వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ పీయూష్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాలు, దాతలు, ప్రజల భాగస్వామ్యం పీ4, పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారాలు, అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తన క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. జిల్లా అధికారులు ఇతర సిబ్బంది కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు పీ4 కార్యక్రమంలో 60 శాతం బంగారు కుటుంబాలను వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. పీ4 బంగారు కుటుంబాలకు వెరిఫికేషన్ ప్రక్రియ మరింత వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఈ కార్యక్రమంపై జిల్లా స్థాయి అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

- తరువాయి 2లో..

# ప్రకృతి వ్యవసాయానికి

## కొత్త ఊపునిచ్చిన కొనుగోలు దారులు

-విక్రేతల అనుసంధాన సమావేశం
-ప్రకృతి వ్యవసాయ రైతు ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు
-జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి - మాజీ స్పెషల్ సిఎస్ టి.విజయకుమార్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమహేంద్రవరంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై స్థానిక జెఎన్.రోడ్డులోని (సూర్య గార్డెన్స్) కొనుగోలు దారులు-విక్రేతలఅనుసంధాన సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలియచేశారు.

అందుకు అనుసరించి తూర్పు గోదావరి,ఏలూరు, పశ్చిమగోదావరి,ఎన్‌టీఆర్,కొనసీమ, కృష్ణా, కాకినాడ (డెల్టా ప్రాంతం) జిల్లాలకు చెందిన బయో రిసోర్స్ సెంటర్ ఉత్పత్తులు మరియు ఇన్‌పుట్‌ల స్టాల్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, డెల్టా ప్రాంత రైతులు, అగ్రిగేటర్లు, ప్రాసెసర్లు, రిటైలర్లు మరియు సర్వీస్ ప్రొవైడర్లు పరస్పర అనుసంధానం కావడానికి ఈ సమావేశం వేదికగా నిలిచిందన్నారు. రైతు ఉత్పత్తులకు ప్రత్యక్ష మార్కెట్ కల్పించడమే లక్ష్యంగా ఈ నెట్‌వర్కింగ్ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయన రహిత, నాణ్యమైన

- తరువాయి 2లో..

# ప్రకృతి వ్యవసాయానికి కొత్త ఊపునిచ్చిన కొనుగోలు దారులు

మొదటిపేజి తరువాయి

ఆహార ఉత్పత్తులను వినియోగ దారులకు అందించవచ్చని ఆమె తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయ రంగంలో ఉత్పత్తి మాత్రమే కాకుండా మార్కెటింగ్ వైపు కూడా దృష్టి సారించాలని సూచించారు. రైతు నుండి వినియోగదారుడికి నేరుగా అనుసంధానం ఏర్పడితే రైతు ఆదాయం గణనీయంగా పెరుగు తుందని పేర్కొన్నారు. అదే సమయంలో ప్రజల ఆరోగ్య పరిస్థితుల్లో కూడా మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. రైతులు ధైర్యంగా ముందడుగు వేసి ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతు స్వావలంబన సాధిస్తారని, సమాజానికి ఆరోగ్యభద్రత కల్పించగలమని పేర్కొన్నారు. ప్రతి రైతు ఒక మార్పు దూతగా మారి, తన పొలంలో ప్రారంభించిన ప్రకృతి వ్యవసాయాన్ని పక్క రైతులకు కూడా పరిచయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం అనేది కేవలం పంటల ఉత్పత్తి కాదు – ఇది భూమి, మనిషి మరియు ప్రకృతి మధ్య సమతుల్యతను నిలబెట్టే సుస్థిర జీవన విధానం అని ఉద్ఘాటించారు.

మాజీ స్పెషల్ ప్రధాన కార్యదర్శి / రైతు సాధికార సమితి కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు, టి. విజయ్ కుమార్ (రిటైర్డ్ ఐఏఎస్) జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొని రైతులు, వ్యాపారవేత్తలు మరియు కొనుగోలు దారులతో ప్రత్యక్షంగా సంభాషించడం జరిగింది. విత్తనం నుండి పంట కోత వరకు ప్రకృతి వ్యవసాయ విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. భూమి ఆరోగ్యం కాపాడుతూ స్వచ్ఛమైన ఆహార ఉత్పత్తులు పండించడంలో ప్రకృతి వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, ఇది కేవలం ఒక పద్ధతి మాత్రమే కాకుండా రైతు జీవన విధానంలో సానుకూల మార్పు తీసుకువచ్చే ఉద్యమమని వివరించారు. రసాయనాల అధిక వినియోగంతో భూమి సారవంతత తగ్గిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రకృతి వ్యవసాయం భూమికి మళ్లీ జీవం పోసే సాధనమని తెలిపారు. జీవామృతం, ఘనజీవామృతం, వృక్ష కషాయాలు వంటి సహజ పద్ధతుల ద్వారా నేలలోని సూక్ష్మజీవులను సంరక్షించి, భూమి ఉత్పాదకతను దీర్ఘకాలికంగా పెంచుకోవచ్చని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, దిగుబడులు స్థిరంగా లభిస్తాయని, మార్కెట్‌లో రసాయన రహిత ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ రైతుకు మెరుగైన ఆదాయాన్ని అందిస్తుందని వివరించారు. భూమిని తల్లిలా భావించి దానిని రక్షించడం ప్రతి రైతు బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన నేల మరియు స్వచ్ఛమైన ఆహారం అందించడం మనందరి కర్తవ్యమని స్పష్టం చేశారు.

–రైతుల అనుభవాలు

రైతులు సత్యనారాయణ, శ్రీనివాస్, రాంబాబు, మల్లికార్జునరావు తమ ప్రకృతి వ్యవసాయ అనుభవాలను వివరించారు. ఇతర రైతుల నుండి ఉత్పత్తులు సేకరించి వ్యాపారవేత్తలుగా ఎదిగిన విధానాన్ని తెలియజేశారు.రాంబాబు తన వద్ద దేశీ వరి, మిల్లెట్స్, పండ్లు, బెల్లం, తేనె తదితరంగా40-45 ప్రకృతి వ్యవసాయమార్కెటింగ్ చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, ప్రతి రైతు ఉత్పత్తి దశతో పాటు మార్కెటింగ్ దశలోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. రైతు ఒక ఉత్పత్తిదారుడిగానే కాకుండా వ్యాపారవేత్తగా కూడా ఆలోచించే దిశగా ముందుకు రావాలని పేర్కొన్నారు. ఉత్పత్తులకు బ్రాండింగ్, ప్యాకేజింగ్, నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చని వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు వ్యవసాయ శాఖ నుండి సాంకేతిక మార్గదర్శకత్వం, శిక్షణా కార్యక్రమాలు, మార్కెటింగ్ అనుసంధానం, ప్రభుత్వ పథకాల ద్వారా పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు. రైతులు సమూహాలుగా ఏర్పడి పనిచేస్తే ప్రభుత్వ సహకారం మరింత సమర్థవంతంగా అందుతుందని పేర్కొన్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా కెపిఐ అప్‌డేట్ చేయాలి

మొదటిపేజి తరువాయి

జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో విజన్ యూనిట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను మండలాలు వారిగా నమోదు చేసి వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, తమ శాఖలకు సంబంధించిన కీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్స్(కెపిఐ) కింద నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సక్రమంగా వివరాలు అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో కాకినాడ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారా యణ, సీపీవో పీ.త్రినాథ్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లి బాబు, కె.శ్రీరమణి సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ పిసిబిలో.. 'ఈ'శ్వరుడి మాయాజాలం..

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**
కాకినాడ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కార్యాలయంలో వింత పరిస్థితి నెలకొంది. అక్కడ పని చేసే శాశ్వత సిబ్బంది కేవలం నలుగురు కాగా, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఏకంగా 22 మంది ఉన్నారు.ఈ సంఖ్యా బలమే ఇప్పుడు ఒకే సీటులో 15ఏళ్లుగా పాతుకుపోయిన ఒక 'మాయావి'కి వరంగా మారింది. అధికారులకే దిశానిర్దేశం చేస్తూ,వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకున్న ఆ వ్యక్తిపై పలు ఫిర్యాదులు అందుతున్నాయి.

**అధికారి వింటే 'మామూలు'.. వినకపోతే 'మోసమే'!**
కాకినాడ ఆఫీసులో ప్రాంతీయ అధికారి సైతం ఆ15 ఏళ్ల 'ఈ' అక్షరధారి చెప్పినట్టు వినాల్సిందేనన్న చర్చ నడుస్తోంది. దీని వెనుక పెద్ద నెట్‌వర్కే ఉంది:

**నెలవారీ,ఆరు నెలల కవర్లు:** అధికారి గనుక ఆయన మాట వింటే, స్థానిక ఫ్యాక్టరీల నుండి వచ్చే భారీ నెలవారీ, ఆరు మాసాల మామూళ్ల 'కవర్లు' సజావుగా అందుతాయి.

**ఫిర్యాదుల అస్త్రం:** ఒకవేళ ఏ అధికారి అయినా నిజాయితీగా పని చేయాలని చూసినా, లేదా ఈయన మాట వినకపోయినా.. వెంటనే సదరు అధికారిపై పైస్థాయిలో తప్పుడు ఫిర్యాదుల 'కవర్లు' పంపడం ఈయనకు వెన్నతో పెట్టిన విద్య. ఎవరి మీదైనా, ఎప్పుడైనా ఫిర్యాదులు చేయించగల శక్తిని, నెట్‌వర్క్‌ను ఈయన ఇక్కడ 15 ఏళ్లలో సంపాదించుకున్నారు.

**ఆకస్మిక తనిఖీలా? ముందే అందిన సమాచారమా?**
ఫ్యాక్టరీల నుండి వచ్చేగాలి,నీటి కాలుష్యాన్ని పట్టుకోవడానికి అధికారులు ప్లాన్ చేస్తే.. ఆ ప్లాన్ ఆఫీసు గడప దాటకముందే ఫ్యాక్టరీ యజమానుల టేబుల్ మీదకు చేరుతుంది. ఈ 'ఇన్ఫార్మర్' వ్యవస్థకు సూత్రధారి ఆయనేనని ప్రచారం జరుగుతోంది.

**సెటిల్మెంట్ డ్రామా:** అధికారులు వెళ్లే సమయానికి ఫ్యాక్టరీలో అంతా సవ్యంగా ఉండేలా చూసి,తనిఖీలను కేవలంఒక డ్రామాలా మార్చేస్తున్నారు.ఈఅపవిత్ర బంధం వల్ల పర్యావరణం నాశనమవుతున్నా, ఈయన జేబులు మాత్రం నిండుతున్నాయి.

**22 మంది సైన్యం.. ఒకే సేనాధిపతి!**
ఆఫీసులో ఉన్న 22 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని తన కనుసన్నల్లో నడిపిస్తూ, అధికారులను ఒంటరిని చేయడం ఈయన శైలి. జీవో 126 ప్రకారం పారదర్శకత ఉండాలని ప్రభుత్వం మొత్తుకుంటున్నా, రాజకీయ పలుకుబడితో బదిలీలను అడ్డుకుంటూ ఇక్కడే పాతుకుపోయారు. ఆఫీసు మొత్తం ఈయన కంట్రోల్‌లో ఉండటంతో, అధికారులు కూడా అస్మదీయుడిలా మారిపోక తప్పని పరిస్థితి సృష్టించారు.

**డిజిటల్ ఆధారాల దొంతర: ఫోన్ కాల్స్.. ఫోన్‌పే లే సాక్ష్యం!**
ఇండస్ట్రీస్ నుంచి ఫోన్‌పే, గూగుల్ పే ల ద్వారా గాని ఇతని పర్సనల్ అకౌంట్స్‌లోకి ఎంతెంత క్యాష్ నెలకి పడుతుంది అనేది విచారణలో తేలాల్సి ఉంది. నిత్యంకంపెనీల యజమానులు ఇతనితో మాట్లాడుతున్నా రు. వందల్లో ఉన్న కంపెనీ యజమానులకు ఇతనితో ఉన్న కాంటాక్ట్స్, అతని ఫోన్ డేటాను పరిశీలిస్తే పూర్తి అక్రమాలు అర్థం అయిపోతాయి. చట్టప్రకారం ఈ డిజిటల్ సాక్ష్యాలు ఇతని అక్రమ సామ్రాజ్యానికి నిలువుటద్దం.

**హెచ్‌ఓడి దృష్టిలోకి అక్రమ సామ్రాజ్యం**
అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వింటి యేసురాజు విజయవాడలోని మెంబర్ సెక్రటరీకి సమర్పించిన ఫిర్యాదులోఈఅంశాలన్నీ ప్రస్తావిం చారు. 15 ఏళ్లుగా ఒకే చోట ఉంటూ, సమాచారాన్ని లీక్ చేస్తూ, అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తున్న సదరు వ్యక్తిపై మరియు ఈ అక్రమ నెట్‌వర్క్‌పై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

**వ్యవస్థ ప్రక్షాళన జరగాలి**
సిబ్బంది తక్కువ ఉన్నారనే నెపంతో ఒక అవుట్‌సోర్సింగ్ వ్యక్తి వ్యవస్థను శాసించడం దారుణం. విజయవాడ అధికారులు వెంటనే స్పందించి, ఈ 15 ఏళ్ల అక్రమ పీఠాన్ని కదిలించకపోతే కాకినాడ జిల్లాలో పర్యావరణ పరిరక్షణ అనేది కాగితాలకే పరిమితం కానుంది.

# ప్రత్యేక ప్రణాళికతో పిఠాపురం అభివృద్ధి

– మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్





**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రత్యేక ప్రణాళికతో పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీ అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్ అన్నారు. పిఠాపురం మున్సి పల్ కార్యాలయంలో బుధవారం అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాలు అభివృద్ధి చేసేందుకు ఏపీ అర్బన్ టీం నిపుణుల రెండు రోజుల పర్యటన ద్వారా ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందని, నివేదిక ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ద్వారా అభివృద్ధి చేసే నివేదికను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అందజేసి, ఆయన ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు జరుగుతాయని ఆయన తెలిపారు. పట్టణంలో శానిటేషన్ మెరుగుకు సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో 40 మంది పిఠాపురం మున్సిపాలిటీకి, 16 మంది గొల్లప్రోలు నగర పంచాయతీకి ఔట్సోర్సింగ్ పద్ధతిపై టౌన్ లెవెల్ ఫెడరేషన్ ద్వారా వారిని నియమించి శానిటేషన్ మెరుగుకు కృషి చేస్తామన్నారు. అధికారుల పర్యవేక్షణ సరిగా జరగాలని, ప్రజల నుండి సానుకూల స్పందన రావాలి అనే నినాదంతో అధికారులు పనిచేయాలన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం పరంగా నిధులు సమకూర్చడం జరుగుతుందని, రాబోవు రోజుల్లో విజిబుల్ క్లీనింగ్ శానిటేషన్ ఇంటి నుండే శుభ్రంగా ఉండాలి అనే నినాదంతో... దుకాణదారులు, స్ట్రీట్ వెండర్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర పరిధిలో ప్రతి ఒక్కరు రోజంతా శుభ్రత చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజల భాగస్వామ్యంతో ఇది జరగాలని సూచించారు. పిఠాపురం మున్సిపాలిటీలో నిధుల లభ్యతను బట్టి అత్యవసర పనులు తర్వాత మిగిలిన పనులు చేయడం జరుగుతుందన్నారు. ఏపీ అర్బన్ టీం సభ్యులు తయారుచేసిన నివేదికను ఆయన పరిశీలించారు. డిఎంఏ వెంట ఆర్డీవో నాగ నరసింహారావు, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు, గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివా సులు, ప్రిన్సిపాల్ అర్బన్ ప్యానల్ ఆర్కిటెక్ సి.శ్రీకమల్, మౌలిక వసతుల రూపకల్పన అధికారి రాజేష్ బాబు, ఆర్కిటెక్ ఇర్ఫాన్, అర్బన్ డిజైనర్ ప్రలీన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

– ఏఎస్పి హేమంత్





**చింతూరు, మేజర్ న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని చింతూరు ఏఎస్పి హేమంత్ పేర్కొన్నారు. చింతూరులో గత మూడు రోజులుగా స్థానిక బాలికోన్నత పాఠశాలలో పిఈటి, ఫిజికల్ డైరెక్టర్ ు జరిగిన స్పోర్ట్స్ మీట్ ఆఖరి రోజు బుధవారం ఎ ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మూడురోజులుగా పిఈటి, పీడీలకు, కబడ్డీ, ఫుట్బాల్ బాల్ బ్యాడ్మింటన్, తాడు లాగటం, వాలీబాల్ తదితర క్రీడలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ఏఎస్పి బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఏఎస్పి ని శాలువా కప్పి సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో 180 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బహుమతి ప్రధానోత్సవంలో చింతూరు ఎస్ఐ రమేష్, డిప్యూటీ డైరెక్టర్ రుక్మానంద్, ఏటిడబ్ల్యూఓ రామ తులసి, శంకర్, ఎంఈఓ లక్ష్మీనారాయణ, హెచ్ఎం వెంకటనారాయణ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యటన ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదం

**– కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలు, రోడ్డు అక్రమణలు, మౌలిక వసతుల లోపాలను పరిష్కరించేందుకుక్షేత్రస్థాయి పర్యటనలు ఎంతో దోహదపడుతున్నాయని నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఆయన డిమార్ట్ ప్రాంతంలోని శ్రీవిద్యా కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో ఉన్న వివిధ సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డిమార్ట్ వీధిలో రహదారిని ఆక్రమించి బట్టికొట్లు ఏర్పాటు చేయడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వివరించారు. దీనిని గమనించిన కమీషనర్, రోడ్డును అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన బట్టికొట్లను తక్షణమే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అలాగే కాలనీలో నగరపాలక సంస్థకు చెందిన స్థలం ప్రహరి లేకుండా ఉండటాన్ని గుర్తించిన కమీషనర్, ఆ స్థలాన్ని పరిరక్షించేలా వెంటనే ప్రహరిగోడ నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి శ్రీవిద్యా కాలనీ నగరపాలక సంస్థ పార్కును సందర్శించిన కమీషనర్‌కు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పార్కును అభివృద్ధి చేసిన విధానాన్ని వివరించారు. పార్కులో ప్రజలకు సౌకర్యంగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, చిన్నపిల్లలు ఆడుకునేందుకు క్రీడ సామాగ్రిని ఏర్పాటు చేయాలని, త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమీషనర్ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న "హ్యాపీ సండే" కార్యక్రమాన్ని శ్రీవిద్యా కాలనీలో నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని కమీషనర్ వెల్లడించారు. ప్రజల భాగస్వామ్యంతో కాలనీ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఏఈ రత్నమాల, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, శ్రీవిద్యా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ గూడవర్తి సత్యమూర్తి,ఎ.లక్ష్మీనారాయణ, కె.నరసింహరావు, ఎన్.సత్యనారాయణ, రామకృష్ణ, బాబురావు, సూరిబాబు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటిన్‌లో లోపాలు లేకుండా నిర్వహించాలి

**– కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అన్నా క్యాంటిన్ నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సూచించారు. బుధవారం ఉదయం సర్పవరం జంక్షన్ సమీపంలో ఉన్న అన్నా క్యాంటిన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటిన్‌లో అల్పాహారం తీసుకుం టున్న ప్రజలతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడారు. క్యాంటిన్ సమయానికి తెరుస్తున్నారా, ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది, ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమాధానాలతో కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహ కులతో మాట్లాడుతూ క్యాంటిన్ పరిసరాల్లో ఎటువంటి అపరిశుభ్రత కనిపించకూడదని, శుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా సేవలు అందించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటిన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందుతున్నదని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఏఈ రత్నమాల పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ వేదికపై రెపరెపలాడించిన నిహారిక



**అమలాపురం, మేజర్ న్యూస్ :** న్యూఢిల్లీలోని కె.డి. జావేద్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్–20 పోటీలలో రామచంద్రపురానికి చెందిన కారుమూరి లేఖా నీహారిక అద్భుత ప్రతిభ కనబరిచి రెండు బంగారు, ఒక రజత పతకాలను సాధించి కోనసీమ జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ వేదికపై రెపరెపలాడించింది. లేఖా నీహారిక లైట్ కాంటాక్ట్ విభాగంలో రెండు బంగారు పతకాలను గెలుచుకోగా, క్రియేటివ్ ఫామ్ వెపన్ విభాగంలో ఒక రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా బెంగళూరులో నిర్వహించనున్న కేలో ఇండియా సౌత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపింది.ఈ సందర్భంగా లేఖా నీహారిక డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. లేఖా నీహారిక విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, కోచ్ బి.కె.రత్నం, కోచ్ అంజనీకుమార్ లను జిల్లా కలెక్టర్ అభినందించారు.

# కలెక్టరేట్ సిబ్బందికి ఏఐ ఫైలింగ్‌పై వర్క్ షాప్ నిర్వహణ

**– వర్క్ షాప్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జేసీ అపూర్వ భరత్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకుని ఫైలింగ్ నిర్వహణ పద్ధతులను మెరుగుపరచడం వంటి అంశాలపై బుధవారం కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బందికి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ అపూర్వ భరత్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజువారి ప్రభుత్వ కార్యకలాపాల్లో ఏఐ టెక్నాలజీని భాగం చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలు చర్చిం చారు. వర్క్ షాప్‌లో భాగంగా ఏఐ టూల్స్‌ని ఎలా ఉపయోగించి మానవ తప్పులను తగ్గించుకోవాలి, కార్యాలయ పనితీరును మెరుగుపరచుకోవ డానికి అనుసరించాల్సిన విధానాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు. కలెక్టరేట్‌లో పత్రాల నిర్వహణకు భవిష్యత్తులో సరైన మార్గదర్శకాలు, సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వర్క్ షాప్‌లో సీపీవో పీ.త్రినాథ్, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో పలు ఫార్మా కంపెనీలకు 19 మంది ఎంపిక



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూల కోసం ప్రతీ వారం రామచంద్రపురం ఉపాధి భవన్‌లో 38వ జాబ్ మేళాలో భాగంగా బుధవారం నిర్వహించిన జాబ్ మేళాలో వి.ఎల్.ఆర్. ఫెసిలిటేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వివిధ ఫార్మా కంపెనీల్లో అప్రెంటిషిప్‌గా అరవింద ఫార్మాకు 7, న్యూ లాండ్ ఫార్మాకు నలుగురు, అపోలో ఫార్మసీకు 8 మంది మొత్తం 19 మంది ఎంపికయ్యారు. అపోలో ప్రతినిధి రాజేష్, విఎల్ఆర్ ఫెసిలిటేటర్స్ మేనేజ్మెంట్ ప్రతినిధి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులందరూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఉపాధి అధినేత రామ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకన్న నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి బుధవారం మండలంలోని వెలిచేరు గ్రామంలోని నల్లం ఫౌండేషన్ తరపున చైర్మన్ నల్లం వెంకట రామారావు, సెక్రటరీ నల్లం భారతి రూ.1,00,116 లు డిప్యూటి కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావుకి అందించారు. ప్రతి సంవత్సరంనల్లం ఫౌండేషన్ ఆవిర్భావదినం సందర్భంగ నవంబర్20వ తేదీన అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. వీరికి స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి కందికుప్ప గ్రామస్థులు ఏడిద సూర్య ప్రభ, అరుణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ ఓపెన్ చేస్ టోర్నమెంట్ పోస్టర్‌ను విడుదల చేసిన డిఇఒ



**అమలాపురం, మేజర్ న్యూస్ :** మార్చి 8న ఆంధ్ర చెస్ అసోసియేషన్, కోనసీమ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వహించే రాష్ట్రస్థాయి చదరంగా పోటీల పోస్టర్ కోనసీమ డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పి.నాగేశ్వరావు, అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.మమ్మీ బుధవారం విడుదల చేశారు. ఈ పోటీల్లో విజేతలకు లక్ష రూపాయల నగదు బహుమతి, ట్రోఫీ మరియు సర్టిఫికేట్స్ అందజేస్తా రని, ఈ గొప్ప అవకాశాన్ని రాష్ట్ర క్రీడాకారులు సద్వినియోగ చేసుకో వాలని స్కూల్ చైర్మన్ నంద్యాల నాయుడు, ప్రిన్సిపల్ మనువిహార్ కోరారు. ఈ పోటీలు ఢిల్లీ పబ్లిక్ స్కూల్, సమానస క్యాంపస్ అమలాపురంలో జరుగుతాయని, పోటీల్లో పాల్గొనదలచినవారు ఆంధ్ర చెస్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని పాఠశాల కోఆర్డినేటర్ లాల్సన్ తెలియజేశారు. మరిన్ని వివరములకు టోర్నమెంట్ డైరెక్టర్ వి.శ్రీను బాబు 9704594846ను సంప్రదించాలని కోరారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# హెచ్‌పీ ఎల్పీజీ గోదామును జెసి ఆకస్మిక తనిఖీ



తాళ్ళరేవు, మేజర్ న్యూస్ : తాళ్ళరేవు మండలం పాలెకూరు గ్రామంలోని లక్ష్మీ హెచ్.పీ ఎల్పిజీ గోదామును బుధవారం జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. పౌరసరఫరాల అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి స్టాకు వివరాలు ఆరా తీశారు. అనంతరం పి.మల్లవరంలోని ఖండవల్లి హయగ్రీవాచార్యులు లబ్ధిదారుని ఇంటికి గ్యాస్ డెలివరీ బాయ్‌తో పాటు స్వయంగా వెళ్లి పంపిణీ విధానాన్ని, గ్యాస్ సిలిండర్ల బరువును పరిశీలించారు. సిలిండర్లు పూర్తిగా నిబంధనల ప్రకారమే ఉన్నాయా లేదా అనేది తనిఖీ చేశారు. అలాగే గ్యాస్ డెలివరీ బాయ్ ప్రవర్తన, లబ్ధిదారులతో ఉన్న తీరును వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఎలాంటి అక్రమాలు, మోసాలు జరగడానికి వీలు లేదన్నారు. దీపం -2 పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తుందన్నారు. గ్యాస్ ఏజెన్సీలు లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో సేవలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసులు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం సుంకటరేవులోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ఆర్‌ఎస్కె ద్వారా రైతులు అందిస్తున్న సేవలు, ఎరువులు పంపిణీ, ఈకేవైసీ వివరాలను ఆరా తీశారు.

ఈ సందర్భంగా జేసీ.. రైతులతో మాట్లాడి ఆర్ఎస్‌కె ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో పిల్లంక గ్రామంలోని పుష్కర ఘాట్లను జేసీ పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఘాట్లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ ఆదేశించారు.ఈ పర్యటనలో జేసీ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్‌ఎస్‌ఎస్. సత్యనారాయణ రాజు, తాళ్లరేవు మండలం తహసీల్దార్ ఎం.సూరిబాబు, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్, ఏఎస్వో, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ విద్య లక్ష్యంగా 'అక్షర ఆంధ్ర'



అమలాపురం, మేజర్ న్యూస్ : అక్షర ఆంధ్ర కార్యక్రమం నిరక్షరాస్యత తగ్గించి, ప్రతి ఒక్కరికీ విద్య అందించాలనే లక్ష్యంతో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం అమరావతి నుండి రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, వయోజన విద్య డైరెక్టర్ రంజిత్ భాషా వీడియో కాన్ఫరెన్స్ వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి అక్షరాంధ్ర కార్యక్రమంపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వయోజన విద్య నేర్పడం సామాజిక ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమైన ముందడుగు అన్నారు. అక్షర ఆంధ్ర ప్రభుత్వం చేపట్టిన వయోజన విద్య కార్యక్రమమని, చదువు మానేసిన లేదా చదవడం, రాయడం రాని పెద్దలకు మౌలిక విద్య అందించడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. నిరక్షరాస్యులైన 15 ఏళ్ల పైబడిన వారికి చదవడం, రాయడం, లెక్కలు నేర్పడం వంటి అంశాలతో పాటుగా మహిళలు, గ్రామీణ ప్రజలు, వెనుకబడిన వర్గాలకు విద్యావకాశాలు డిజిటల్ అక్షరాస్యత కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 5340 మంది వాలంటీర్లు 53,092 వయోజనులకు విద్యాబోధన ఆన్లైన్ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రత్యేక వయోజన విద్యా కేంద్రాలు ఏర్పాటు చేస్తారన్నారు. 2029 నాటికి రాష్ట్రాన్ని 100% అక్షరాస్యత రాష్ట్రంగా మార్చడమే ప్రధాన ధ్యేయంగా బ్యాంకింగ్, వ్యవసాయం, ఆరోగ్యం వంటి జీవన నైపుణ్యాలు కూడా బోధించడం జరుగుతుందన్నారు. సాక్షరత కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ లిటరసీ మరియు న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్ (ఎఫ్.ఎల్.ఎన్.ఏ.టి) ప్రీ పరీక్షలు ఈ నెల 28న నిర్వహిస్తారన్నారు. ఫైనల్ పరీక్షలు మార్చి 15న నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ జిల్లా నోడల్ అధికారి జి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

# శిశుగృహ ద్వారా పిల్లలు దత్తత ఇచ్చే కార్యక్రమం



అమలాపురం,మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శిశుగృహ ఏర్పాటైన తరువాత మొట్టమొదటిగా ఆడపిల్లను దత్తత ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ శిశు గృహ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న 15 నెలల పాప సంజనను దేశవ్యాప్తంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న పిల్లలలేని దంపతులకు పిల్లలు దత్తత ఇచ్చే కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఆన్లైన్ ప్రాధాన్యతలో కేరళకు చెందిన బాదుషా, సమీనా దంపతులు ఎంపికయ్యారని వారికి ఈ పాపను దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా శిశుగృహం ద్వారా దేశవ్యాప్తంగా సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ పోర్టల్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న పిల్లలు లేని దంపతులకు పిల్లల దత్తత కార్యక్రమం చట్టబద్ధంగా సమర్థవంతంగా నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అసహాయ పిల్లలకు సుఖమైన గృహం, ఉజ్వల భవిష్యత్తును అందించడం జరుగుతుందన్నారు. దత్తత తీసుకున్న పిల్లలను కన్నబిడ్డలుగా ప్రేమతో చూసుకుని, వారికి మంచి విద్య, భవిష్యత్తు అందించాలని దత్తత తీసుకున్న దంపతులకు సూచించారు. జిల్లా శిశు గృహం ఈ ప్రక్రియలో దత్తత తీసుకునే వారికి పూర్తిగా సహకరిస్తుందన్నారు. ఈ శిశుగృహం ద్వారా సామాజిక న్యాయం, పిల్లల సంక్షేమానికి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దత్తత తీసుకున్న తర్వాత పిల్లల పోస్ట్ అడాప్షన్ ఫాలో-అప్ ప్రక్రియ సిఎఆర్ఏ మార్గదర్శకాల ప్రకారం కొనసాగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పిల్లల సంక్షేమం, దత్తత తీసుకున్న తల్లిదండ్రుల సామర్థ్యం నిరంతరం పరిశీలిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కె.నాగమణి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి బి.ఉమాలక్ష్మి, ప్రొటెక్షన్ ఆఫీస్ నాన్ ఇన్స్టిట్యూషన్ కేర్ శిరీష, శిశు గృహ మేనేజర్ ఎం.వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

## వైభోగం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం

– కనుల పండుగగా గరుడోత్సవం





ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం గ్రామంలో వేంచేసి యున్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నాలుగో రోజు బుధవారం వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉదయం శంకు చక్ర నామార్చన, సహస్ర దీపాలంకరణ సేవ, ఉంజాల్ సేవ తదితర కార్యక్రమాలను పండితులు శ్రీమాన్ ఖండవిల్లి సూర్యనారాయణ చార్యులు, సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి నేతృత్వంలో ఘనంగా జరిగాయి. అనంతరం మిరిమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణ, బాణాసంచా కాల్పులు నడుమ గరుడోత్సవం ఆద్యాంతం వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ పారిశ్రామికవేత్త పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ మేనేజర్ గోరింట వినయ్ కుమార్ రాజు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు

– మారాసు గంగాధర్



ఎటపాక, మేజర్ న్యూస్ : పోలవరం జిల్లా రంపచోడవరం ఎటపాక మండలంలో 26వ తేదీ గురువారం నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుంది అని జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కార్యకర్తల కుటుంబాలకు భరోసా ఇవ్వటం కోసం ఒక ప్రతిష్టాత్మకంగా ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టారు కనుక జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని, సభ్యత్వాలు చేయించుకోవాలని, ఈ సభ్యత్వం చేయించుకోవడం వలన కార్యకర్త కుటుంబానికి భరోసా ఉంటుందని ఏదైనా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగితే ప్రమాద తీవ్రతను బట్టి పదివేల నుంచి యాభై వేల వరకు పార్టీ నుంచి అందించడం జరుగుతుందని, ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 5 లక్షల వరకు భీమా అందించడం జరుగుతుంది అని తెలియజేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న విలేఖరికి ఆర్థిక సహాయం



రావులపాలెం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఈతకోట గ్రామానికి చెందిన విలేకరి గంధ్రోతు సతీష్ ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకుని, తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. సతీష్‌ను కొత్తపేట నియోజకవర్గ ఎలక్ట్రానిక్స్ మీడియా సభ్యులు పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, సతీష్‌కు 27,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వీరితో పాటు రావులపాలెం సిఆర్‌సి తరపున 25,000 ఆర్థిక సహాయం అందించారు.ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆర్థిక సహాయం చేసిన ఎలక్ట్రానిక్స్ మీడియా సభ్యులకు మరియు సిఆర్‌సి సభ్యులకు సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏజెన్సీలో పెద్దపులి వ్యవహారం... గందరగోళం





**– అటవీశాఖ ఉన్నతాధికారులు ద్వంద్వ వైఖరి**

**– పోలవరం జిల్లాలో ప్రజలు భయాందళనలు**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో పెద్దపులి వ్యవహారం గందరగోళంగా మారడంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పది రోజుల క్రితం పాపికొండలు అభయారణ్యంలో వదిలిన పెద్దపులి జనవాసాల్లోకి రాలేదని,అటవీ శాఖ ఉన్నతాధికారి ఒకరు తాజాగా ప్రకటించడంతో గందరగోళం చెలరేగింది. అంతకుముందు పోలవరం జిల్లా అటవీ శాఖ అధికారి రంపచోడవరంలో విలేకరుల సమావేశం నిర్వహించి రంపచోడవరం అటవీ ప్రాంతంలో పులి సంచారం ఉన్నట్లు గుర్తించామని ప్రకటించారు. అయితే తూర్పుగోదావరి జిల్లాలో కూర్మాపురం దగ్గర గత నెలలో పట్టుబడిన పెద్దపులికి విశాఖపట్నం జంతు సంరక్షణ కేంద్రంలో వైద్యం చేసిన తర్వాత దాని ఆరోగ్యం నిర్ధారణ చేసి, ఈనెల 14వ తేదీన పాపికొండలు అభయారణ్యంలో విడిచిపెట్టి ఆ దృశ్యాలు మీడియాకు అటవీశాఖ అధికారులు విడుదల చేశారు. కాగా కాగా గత రెండు రోజులుగా పాపికొండలు అటవీ ప్రాంతంలో విడిచిపెట్టిన పెద్దపులి రంపచోడవరం మారేడుమిల్లి మండలాల పరిధిలోని గిరిజన గ్రామాల్లో సంచరిస్తున్నట్లు సామాజిక మాధ్యమాలలో విస్తృత ప్రచారం జరగడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో స్థానిక అటవీశాఖ జిల్లా అధికారి శివకుమార్ గంగల్ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించి, రంపచోడవరం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం వాస్తవమేనని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇదిలా ఉండగా రాజమండ్రిలో అటవీ శాఖ ఉన్న అధికారి మరో మీడియా సమావేశం నిర్వహించి, పెద్దపులి కదలికలపై మరో రకంగా వివరించారు. పాపికొండలు అటవీ ప్రాంతంలో వదిలిన పెద్దపులి సంచారం శాటిలైట్ ట్రాకర్ ద్వారా పరిశీలిస్తున్నామని, దానికి ఎక్స్‌ప్లోరర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. పెద్దపులి జనవాసాలకు దగ్గరగా లేదని, అటవీ ప్రాంతంలోనే సంచరిస్తుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. మరి కూర్మాపురం వద్ద పట్టుబడిన పెద్దపులి పాపికొండలు అటవీ ప్రాంతంలోని సంచరిస్తే, రంపచోడవరం అటవీ ప్రాంతంలో మరో పెద్దపులి సంచారం ఉందా, లేక అటవీ రక్షణ కోసం సంబంధిత అధికారులే ఈ విధంగా ప్రచారం చేస్తున్నారా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. 19వ తేదీన పాపికొండల అభయారణ్యంలో విడిచి పెట్టాం అని ఒక అధికారి, 14వ తేదీన విడిచి పెట్టామని మరో అధికారి ప్రకటన చేసారని, ఏది వాస్తవమో తేల్చాలని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే సీనియర్ తెలుగుదేశం నాయకులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. పెద్దపులి గాని, ఇతర క్రూర జంతువులు జనారణ్యంలోకి అలవాటు పడితే వాటిని బంధించి జూ పార్కులలో ఉంచాలన్నారు. మరలా అభయారణ్యంలో విడిచి పెట్టడం వలన గిరిజన ప్రాంతంలో నివసించే ప్రజలపై పులి దాడి చేస్తే ఎవరు బాధ్యులని ఆయన ప్రశ్నించారు. పులులు వల్ల గిరిజన ప్రాంతాలలో ఎవరి ప్రాణాలు పోయినా అటవీ శాఖ అధికారులే బాధ్యత వహించాలన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా -ఎస్సై చినబాబు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించినట్లు జడ్డింగి ఎస్సై చినబాబు తెలిపారు. బుధవారం జడ్డంగి చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఐ చిన్న బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించి, హెల్మెట్ లేకపోవడం, ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ మరియు వాహన పత్రాలు సరిగా లేకపోవడం వంటి ఉల్లంఘనలపై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం ఎంవీ చలాన్లు విధించినట్లు ఎస్సై తెలిపారు.



## మూడో రోజు ఇంటర్ పరీక్షలు

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మూడో రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షకు 70 మంది గైర్హాజరు అయినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. బుధవారం జూనియర్ కళాశాలతో పాటు అక్షర, గురుకుల బాలికల కళాశాలల్లో పరీక్షలు జరిగాయి. మూడు సెంటర్లలో 1016 మందికి గాను 946 మంది పరీక్షకు హాజరయ్యారు.

## అర్హులైన వాహన చోదకులను మాత్రమే నియమించాలి

**– పిల్లల భద్రత పట్ల అప్రమత్తతో వ్యవహరించాలి**

**– పాఠశాల యాజమాన్యాలకు డిటీవో శ్రీనివాసరావు సూచన**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** పాఠశాల బస్సులకు అన్ని విధాల అర్హులైన వాహన చోదకులను మాత్రమే నియమిస్తూ పిల్లల భద్రత పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు పాఠశాల యాజమాన్యాలకు పేరెంట్ కమిటీలకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు స్కూలు కాలేజీ యజమానులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలు పోలీసు రవాణా విద్యా శాఖల సంయుక్త సమావే శం బడుగుల భద్రతా బాధ్యతా అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిఓ ప్రసంగిస్తూ పిల్లల భద్రత మొదటి ప్రధాన బాధ్యత తీసుకుంటూ బస్సు భద్రతా నిబంధనలు, పూర్తి గా ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో ఉండాలన్నారు. బ్రేకులు, టైర్లు, లైట్లు అన్నీ సరిగ్గా పనిచేయాలన్నారు. అత్య వసర ద్వారాలు, అగ్నిమా పక పరిక రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. సహాయక సిబ్బంది (అసిస్టెంట్), ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యా సంస్థలు అనుభ వజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించాలని, అతివేగం, సెల్‌ఫోన్ ఉపయోగం జరిగితే కఠోర చర్యలు గైకొంటామన్నారు ఓవర్‌లోడింగ్ నిషేధమని రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించితే సీజ్ చేసి, జరిమా నాలు విధించడం జరుగుతుందన్నారు.

తల్లిదండ్రుల బాధ్యతలు గూర్చి చెబుతూ పిల్లలకు బస్సు నియమాలు నేర్పించాలన్నారు. కిటికీ బయటకు చేతులు, తల బయట పెట్టకూడదన్నారు. బస్సు పూర్తిగా ఆగిన తర్వాత మాత్రమే ఎక్కాలి, దిగాలన్నారు. బడి బస్సు భద్రత ఒకరి బాధ్యత కాదని డ్రైవర్, పాఠశాల, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరి కలిసి పిల్లల ప్రాణ భద్రతను చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, వంశీధర్, పాఠశాల యజమాన్యాలు, పోలీస్ రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ లారీ ఓనర్స్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం పట్టణంలో ది లారీ మోటార్ వర్కర్స్ యూనియన్ కళ్యాణ మండపంలో లారీ ఓనర్స్ మరియు వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగి ంది. ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షులుగా జ్యోతుల రమణ, అధ్యక్షు లుగా వాకాడ కనకరాజు, ఉపాధ్యక్షులుగా కేసనకుర్తి వీరబాబు, కార్యదర్శిగా గొర్ల శివ, సహాయ కార్యదర్శిగా కరిమెరకల కృష్ణ, కోశాధికారిగా పోరాబత్తుల సత్తిబాబు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన వాకాడ కనక రాజు మాట్లాడుతూ కార్యవర్గ ఎన్నిక ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే ఐక్యతతో ఎల్లప్పుడూ కలిగి ఉండాలని ఆయన యూనియన్ సభ్యులను అభినందిస్తూ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ మరిడమ్మ లారీ ఓనర్స్ మరియు వర్కర్స్ యూనియన్ సభ్యులంతా పాల్గొన్నారు.

## ఈ నెల 28న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**పెద్దాపురం,మేజర్ న్యూస్ :** ఈ నెల 28వ తేదీన శనివారం ఉదయం 11 గంటలకు, మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించబడునని, కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొననున్నారని, కమీషనర్ తెలిపారు. కావున పురపాలక సంఘ వివిధ శాఖల విభాగాధిపతులు విధిగా హాజరు కావాలని, కమీషనర్ తెలిపారు.

## ఎమ్మెల్యే శిరీషపై మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు తగదు

**– మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** కిడ్నీ వ్యాధిగ్రస్తుల పరామర్శకు ఊర్లకులపాడు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిపై ఆరోపణలు అర్థరహితమని మాజీ జడ్పిటిసి కోసూరు బుచ్చి చిన్నాలమ్మ అన్నారు. ఎమ్మెల్యే శిరీష దేవి ప్రస్తుతం అసెంబ్లీ జరగడం వల్ల అమరావతిలో ఉన్నారు. అక్కడ ఉన్నా మేము విషయం తెలియజేయగా,పేపర్లలో విషయం రాగానే వెంటనే ఉన్నతాధికారులతో మరియు మెడికల్ డిపార్ట్మెంట్‌తో మాట్లాడి 10రోజుల పాటు మెడికల్ క్యాంప్ నిర్వహించి, బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి రావడానికి కారణాలు గుర్తించాలని ఆదేశించడం జరిగింది. తక్షణమే డిఎంహెచ్వోకూడా పర్యటించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. ఎమ్మెల్యే శిరీష ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ అధికార్లు కూడా నీటిపరీక్షలు నిర్వహించారు. మేము జామాయిల్ తోటల వల్ల వస్తుందేమోనని, తోటలు తొలగించాలని చెప్పగా సంబంధిత అధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యే శిరీష మాకు చెప్పారని అన్నారు. కూటమి నాయకులు వచ్చి పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులతో, ఎమ్మెల్యేతో మాట్లాడి సమీక్షిస్తున్నారు. గిరిజన సంక్షేమ కమీషన్ ఛైర్మన్ కూడా నిన్న విచ్చేసి బాధితులను పరామర్శించి వైద్య పరీక్షలు చేసి నిజ నిర్ధారణ తొందరగా చెయ్యాలని అధికారులను ఆదేశించారన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు, ఆయాలకు రూ.20వేలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న 1,810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్లుగా మార్చాలని, చట్టబద్ధమైన గ్రాట్యూటీ అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీచేయాలని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ముందు బుధవారం రిలే దీక్షలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిఐటియు పోలవరం జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు కంభం శాంతిరాజు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు.

గత ప్రభుత్వంలో అంగన్వాడీ వర్కర్స్ ఆందోళనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంలో జరిగిన అంగన్వాడి ధర్నాలో పాల్గొని మద్దతు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా, వేతనాలు పెంచలేదన్నారు. ఐసిడిఎస్‌లకు బడ్జెట్, అంగన్వాడీలకు వేతనాలు పెంచకపోవడం దారుణమ న్నారు. అంగన్వాడీలకు పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని 42 రోజులు చారిత్రాత్మక సమ్మెను నిర్వహించా రన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిన నిర్మల, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి కారం రామలక్ష్మి మాట్లాడారు. సమస్యలు పరిష్కారం కావాలని జిల్లా స్థాయి రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే మార్చి రెండో తేదీన విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్రపు రాణి, జిల్లా నాయకులు లక్ష్మి, జి.బేబీరాణి, కలింకోట వెంకటలక్ష్మి, కె.చిన్నికుమారి, అడ్డతీగల, రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రాజెక్టులు పరిధిలోని అంగన్వాడీలు పాల్గొన్నారు.

# వేట్లపాలెం రైస్ మిల్లులో జెసి విస్తృత తనిఖీలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ రైస్ మిల్లులో మంగళవారం రాత్రి జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రైస్ మిల్లులో లోపాలను గుర్తించేందుకు గానూ జేసి సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం దేవులా నాయక్, సామర్లకోట తహశీల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డి, మండల సివిల్ సప్లై అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణల సమక్షంలో ఈ తనిఖీలు విస్తృత ంగా చేపట్టారు. రైస్ మిల్లులో ఉన్న బియ్యం, ధాన్యం నిల్వలను జేసి స్వయంగా లెక్కించి దానికి సంబంధించి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. సుమారు రెండు గంటలపాటు ఆయన రైస్ మిల్లులో తనిఖీలు చేపట్టారు. అనంతరం మిల్లు రికార్డులతో స్థానిక తహశీల్దార్ కార్యాల యానికి విచ్చేసారు. అక్కడ రికార్డులను నిశితంగా పరిశీలిం చారు.ఈ సందర్భంగా పలు లోపాలను అధికారులు గుర్తిం చారు. దానిపై నివేదిక తయారుచేసి సివిల్ సప్లై ఎండికి అందజేయనున్నట్టు జేసీ చెప్పారు. ఈ తనిఖీలో రెవెన్యూ,సివిల్ సప్లై సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## క్రియ పిల్లల పండుగలో బ్రౌన్ పేట పాఠశాలకు బహుమతి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఈ నెల 22 వ తేదీ నియోజకవర్గ స్థాయిలో పెద్దాపురంలో జరిగిన క్రియ పిల్లల పండుగ కార్యక్రమంలో గ్రూప్ పాటల పోటీలలో విభాగంలో సామర్లకోట బ్రౌన్ పేట మునిసిపల్ మోడల్ ప్రైమరి పాఠశాల 4వ తరగతి విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. 4 వ తరగతి తెలుగు వాచకంలోని వీరగంధం తెచ్చారు. గీతానికి ద్వితీయ బహుమతిని సాధి ంచారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వీరన్న మాట్లాడుతూ బ్రౌన్ పేటలో చదువుతున్న పిల్లల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని వారు తరగతిలో చాలా చురుకుగా ఉంటారని వారిలో సహజ సిద్ధంగా వున్న ప్రతిభ పాటవాలకు పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు ఇంటి వద్ద తల్లిదండ్రులు బాధ్యత తీసుకుంటే దేశం గర్వ పడే ఉత్తమ పౌరులుగా అటు కుటుంబానికి ఈ సమాజానికి తోడ్పడే మానవ వనరులుగా రూపాంతరం చెందగలరని అన్నారు. 4వ తరగతిని బోధించే మరియు బహుమతిని గెలుచు కున్న గీతానికి స్వరకల్పన చేసిన ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత దేవగుప్తాపు వీరన్నను, బహుమతి సాధించిన విద్యార్థులను పాఠశాల హెడ్ మాస్టర్ కంచర్ల గుప్తా మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# బుల్లితెరపై మెగా 'సంక్రాంతి' సందడి..

– 'మన శంకర వరప్రసాద్ గారు'

– వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి బాక్సాఫీస్ వద్ద సృష్టించిన సునామీ ఇప్పుడు మీఇంటి పూజా గదిలోకి, హాల్లోకి రాబోతోంది. ఈ ఏడాది సంక్రాంతి విజేతగా నిలిచిన 'మన శంకర వరప్రసాద్ గారు' గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు సర్వం సిద్ధమైంది. అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వ ంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, ఫిబ్రవరి 28 (శనివారం) సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగు ఛానల్‌లో ప్రసారం కానుంది.

**-రికార్డుల వేటలో మెగాస్టార్..** థియేటర్లలో భారీ వసూళ్లు సాధించిన ఈ చిత్రం, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన హవా కొనసాగిస్తోంది. జీ5 (జుజు5)లో ఫిబ్రవరి 11 నుంచి స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమా, ఇప్పటికే 500 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను దాటి సరికొత్త రికార్డును సృష్టించింది. మెగాస్టార్ తనదైన శైలిలో కామెడీ, యాక్షన్, ఎమోషన్స్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, నయనతార, విక్టరీ వెంకటేష్‌ల నటన సినిమాకు అదనపు ఆకర్షణగా నిలిచింది.




**-ముఖ్య విశేషాలు :**

**-నటీనటులు :** చిరంజీవి, నయనతార, వెంకటేష్ దగ్గుబాటి, కేథరిన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్.

**-సాంకేతిక నిపుణులు:** భీమ్స్ సెసిరోలియో అందించిన సంగీతం, సమీర్ రెడ్డి విజువల్స్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి.

**-నిర్మాణం:** షైన్ స్క్రీన్స్&గోల్డ్‌బాక్స్ ఎంటర్‌టైన్ మెంట్స్‌పై సాహు గరపాటి, సుష్మిత కొణిదెల అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.

ఎందుకు చూడాలి..? కుటుంబం అంతా కలిసి చూసేలా హృదయస్పర్శకమైన భావోద్వేగాలు, కడుపుబ్బ నవ్వించే కామెడీ, రోమాలు నిక్కబొడిచే యాక్షన్ సీక్వెన్స్‌లతో అనిల్ రావిపూడి ఈ చిత్రాన్ని మలిచారు. డిజిటల్ మాధ్యమంలో మిస్ అయిన వారు లేదా మరోసారి మెగా వినోదాన్ని ఆస్వాదించాలనుకునే వారు ఫిబ్రవరి 28న జీ తెలుగులో ఈ చిత్రాన్ని వీక్షించవచ్చు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యంతో పేదలకు ఆర్థిక సహాయం, నైపుణ్య శిక్షణ, మార్గదర్శకత్వం అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా స్వావలంబన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ పియూష్ కుమార్ జిల్లా కలెక్టర్లు జిల్లా ఆర్థిక గణాంక అధికారులు సంక్షేమ శాఖలు, విజన్ యాక్షన్ ప్లాన్ అధికారులు, యంగ్ ప్రొఫెషనల్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యం పి.ఫోర్, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, పిజిఆర్ఎస్ అభివృద్ధి ప్రాజెక్టులపై జిల్లాల వారీగా పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 2,666 మంది దాతలు 32,284 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా 2029 నాటికి రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా తొలగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు.కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ అప్లోడ్ అంశాలపై సమీక్షిస్తూ జిల్లా ప్రగతికి కీలకంగా ప్రభుత్వ శాఖల్లో ఉన్న నెలవారి త్రైమాసిక, అర్ధ వార్షిక నివేదికలను సకాలంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. లీడింగ్ ల్యాగింగ్ ఇండికేటర్లను సమతుల్యం చేసి, రియల్ టైమ్ మానిటరింగ్‌తో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం వంటి రంగాల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలను పక్కబందీగా అమలు చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జిల్లా నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ ప్రణాళికలలో పురోగతిని సాధిస్తూ జిల్లా నియోజ కవర్గాల అభివృద్ధికి సమ న్వయంతో పాటుపడాలన్నారు.

ప్రతి నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మరింత శ్రద్ధగా పనిచేసి, జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యాన్ని సాకారం చేయాలన్నారు. పనులను త్వరగా పూర్తి చేసి, స్థిరమైన ఫలితాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక గణాంకఅధికారిమురళీకృష్ణ,డ్వామా,డిఆర్డిఏ పాలక సంచాలకు లు ఎస్.మధు సూదన్, డి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బోయినపూడి మాదిగలపై అగ్రవర్ణ కులస్తులు దాడిపై ఫిర్యాదు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం బోయనపూడి గ్రామస్తులు తో కలిసి లాయర్లు కొత్తపల్లి ప్రసాద్ కొండెపూడి ఉదయ్ కుమార్ కాకినాడ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మండపల్లి సత్యనారాయణ మాదిగ గోడత విజయ్ కుమార్ మాదిగ బోయినపూడి గ్రామస్తులతో డిఎస్పీ కార్యాలయం వద్ద ధర్నా మరియు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

జనవరి 14 తారీఖున బోయినపుడు మాదిగలపై అగ్రవర్ణ కులస్తులు మూకుమ్మడిగా మాదిగలపై ఆడవారు అని చూడకుండా చీరలు జాకెట్లు చించి కిందపడేసి తొక్కి కొట్టినారు. సామర్లకోట సిఐ డిఎస్పీ ఎంక్వయిరీ జరిగిన ఇంతవరకు దోషులను శిక్షింపకుండా దోషులకు కొమ్ముకాస్తూ శాఖాపరమైన చర్యలు తీసుకోకుండా అగ్రకులస్తులు సిఐ వారికి అండగా నిలుస్తున్నారు. దోషులను శిక్షించకపోతే త్వరలో కార్యచరణ ఎంఆర్పిఎస్ నిర్ణయం తీసుకుంటుంది బోయనపూడి గ్రామస్తులు తెలిపారు.

# సహకార సంఘ ఉద్యోగుల డిమాండ్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** సహకార సంఘ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కార దిశగా కూటమి ప్రభుత్వము, ఇచ్చిన హామీపై సమ్మెను విరమించామని సహకార సంఘ ఉద్యోగులు తెలిపారు. ఏలేశ్వరం పట్టణం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వద్ద గత 90 రోజులుగా వివిధ దశలలో సహకార సంఘ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సహకార సంఘాల రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు గత తొమ్మిది రోజులుగా విధులను బహిష్కరించి సమ్మెను తీవ్రతరం చేశారు. ఈ నేపథ్యంలో సహకార సంఘాల ఉద్యోగుల సహకార శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉన్నత అధికారుల సమక్షంలో రాష్ట్ర జేఏసీ నాయకత్వం రాజధానిలో చర్చలు జరిపారు. ఈ చర్చలు ద్వారా గ్రాట్యుటీ 4 లక్షలు, ఐ ఆర్ 20%, భీమా 5 లక్షలు అమలుకు ప్రభుత్వము ఆమోదంపై హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సహకార సంఘ ఉద్యోగులతో పాటు బ్యాంకు సిబ్బంది స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. సహకార సంఘాల జిల్లా అధ్యక్షులుగా సమ్మెను విజయవంతగా ముందుకు నడిపించిన జిల్లా అధ్యక్షులు ఆదినారాయణను సంఘ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ సహకార ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన డిమాండ్లపై కమిటీ వేసి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వాటిని కూడా నెరవేర్చిగా ప్రభుత్వం పని చేయాలని కోరారు. గత 90 రోజులుగా వివిధ దశలలో నిరసన తెలుపుతున్న రాష్ట్ర సహకార సంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు నుండి యధావిధిగా విధుల్లో కొనసాగుతామని ఆయన మిడియా ముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఈవోలు జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, యు విజయకు మార్ రాజు, జే గోపాలకృష్ణ, ఆనందం మరణిరాజు, డిసిసిబి మేనేజర్ రవికృష్ణ,ఏలేశ్వరం లింగంపర్తి, యల్లవరం, రాజవొమ్మంగి, సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం అండ

**– టెట్ మినహాయింపుపై సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు**
**– ఆందోళన వద్దు.. నాణ్యమైన బోధనపై దృష్టి పెట్టండి**
**: టెట్ సలహాదారు డా.కృష్ణ వినాయక్**



**రాజమహేంద్రవరం/అమరావతి, మేజర్ న్యూస్ ( సూర్య ప్రతినిధి ) :** సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతని, టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ విషయంలో ఉపాధ్యాయులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర టెట్ సలహాదారు డాక్టర్ కృష్ణ వినాయక్ భరోసా ఇచ్చారు. బుధవారం అమరావతిలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్టీఎస్) రాష్ట్ర కార్యదర్శి కె. జయరాజు నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఆయనను కలిసి సర్వీస్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించింది.

–న్యాయపరమైన చర్యలు ప్రారంభం :ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ వినాయక్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ఆందోళనను ప్రభుత్వం సానుకూలంగా అర్థం చేసుకుందని తెలిపారు. ముఖ్యంగా టెట్ మినహాయింపు అంశంపై ప్రభుత్వం ఇప్పటికే సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసిందని వెల్లడించారు. మిగిలిన సర్వీస్ అంశాల్లోనూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు అనుకూలంగానే ఉందని, ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు.

–బోధనే పరమావధిగా పనిచేయాలి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక సౌకర్యాలు అందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. "పోటీ ప్రపంచంలో మన విద్యార్థులు ముందుండేలా నిరంతర కృషి చేయాలి. సమగ్ర బోధనతో విద్యాశాఖకు మంచి పేరు తీసుకురావాలి" అని ఆయన కోరారు.

**–అధికారులతో ప్రతినిధి బృందం భేటీ :** అంతకుముందు టీఎన్టీఎస్ ప్రతినిధి బృందం రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంలో సంయుక్త సంచాలకులు సుబ్బారావు, సహాయ సంచాలకులు ఫణి, రాష్ట్ర పరీక్షల విభాగం సహాయ కార్యదర్శి తదితరులను కలిసి పలు సమస్యలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ గోదావరి సంఘ గౌరవాధ్యక్షులు వి. లజపతి రాయ్, రాష్ట్ర నాయకులు జగదీశ్ కుమార్, ఉమ్మడి గోదావరి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుకొండ సత్యనారాయణ, గుంటూరు జిల్లా అధ్యక్షులు పసల బాలస్వామి, శ్రీనివాస్ తదితర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహశీల్దార్ సమావేశం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా ఖచ్చితత్వంతో నిర్వహించే ఉద్దేశ్యంతో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిలో భాగంగా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కోసం ముందస్తు ప్రణాళికలు, డూప్లికేట్ ఓటరు గుర్తింపు వంటి ముఖ్య అంశాలపై చర్చించడం జరిగింది. ఓటరు జాబితాలో ఎటువంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన సమాచారం నమోదు చేయడం అత్యంత అవసరమని ఆమె తెలిపారు. అలాగే ప్రతీ రాజకీయ పార్టీ తమ పరిధిలోని బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని స్పష్టం చేశారు. బూత్ స్థాయిలో సమగ్ర పరిశీలన చేసి డూప్లికేట్ నమోదు, మరణించిన ఓటర్ల వివరాలు, మార్పులు, చేర్పులు వంటి అంశాలను వెంటనే అధికారులకు తెలియజేయాలని, ఆమె సూచించారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షికంగా సాగేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అధికారులు కూడా అందరి సమన్వయంతో ఎన్నికలు నిర్వహణ విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ డిటి లక్ష్మీ కుమారి, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, జడ్పిటిసి గవరసాన సూరిబాబు, సిపిఎం పార్టీ నాయకులు నీలపాల సూరిబాబు, టిపిఓ చింతా ఫణికుమార్, ఆంజనేయులు, పలువురు అధికారులు, పలు పార్టీల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు



**పెరవలి,మేజర్న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 25వ తేదీ బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశముల మేర కు ఎం వెంకట్రావు కార్యనిర్వహణాధికారి వేలువెన్ను గ్రూపు దేవాలయము వారి పర్యవేక్షణలో స్వామివారి హుండీ లెక్కింపు జరుపగా48 రోజులకు గాను ప్రధాన హుం డీల ద్వారా రూ 5,23,941లు అన్నదాన హుండీ ద్వారా రూ 8,200లు మొత్తం రూ 5,32, 141లు ఆదాయం సమకూరి నది. వెండి, బంగారము మరి యు విదేశీ కరెన్సీ ఏమీ వచ్చి ఉండలేదు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు, శ్రీవారి సేవకులు, భక్తులు, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులుపాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు.

## స్నేహితుడికి అండగా ఆర్థిక సాయం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి మానవతా దృక్పథంతో తమ స్నేహితులు అండగా నిలిచారు. మండలంలోని వానపల్లి హై స్కూల్ 1999–2000 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు తమ క్లాస్మేట్ కుకునూరి వీర వెంకట సత్య దుర్గా ప్రసాద్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తమతో పాటు చదువుకున్న స్నేహితుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకున్న స్నేహితులు వెంటనే, అందరూ కలిసి తమ వంతు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకువచ్చి సుమారు రూ.70 వేలు ఆర్థిక సాయాన్ని దుర్గా ప్రసాద్ కుటుంబ సభ్యుల కోరిక మేరకు అందిన మొత్తంలో రూ.60 వేలు బ్యాంకులో డిపాజిట్ చేయగా, రూ.10 వేలు నగదు రూపంలో అందజేశారు. ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల మానవత్వాన్ని గ్రామస్తులు అభినందించారు. సహకరించిన టీచర్లు, స్నేహితులు మరియు స్నేహితురాళ్లకు దుర్గా ప్రసాద్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ ఫ్లెక్సీతో సిపిఐ వినూత్న నిరసన

**– ఫ్లెక్సీ ప్రచారానికి స్పందించకపోతే దీక్షలు చేపడతాం**
**– సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ**




**గొల్లప్రోలు,మేజర్ న్యూస్ :** పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వా లంటూ పిఠాపురం సిపిఐ ఆధ్వర్యంలో ఫ్లెక్సీతో వినూత్న ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ పత్రికా ప్రకటన విడుదల చేశారు. పేద ప్రజల ఇండ్లస్థలాల కోసం గత ప్రభుత్వం భూమి సేకరించి బాధితు లకు పట్టాలిచ్చి స్థలం పంచలేకపోయిందని, గత ఎన్నికల్లో చంద్రబాబు ఒకవైపు పవన్ కళ్యాణ్ ఒకవైపు మేము అధికారం లోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఆ ప్రక్రియ చేపట్టలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలు గుర్తుచేయడానికి సిపిఐ బృం దం బుధవారం ఫ్లెక్సీలు కట్టే కార్యక్రమం చేపట్టారన్నారు. ఐదు సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వం, రెండు సంవత్సరాలు కూటమి ప్రభుత్వం బాధితులకు ఇవ్వకుండా కాలయాపన చేశారని, బాధితులకు అండగా నిలిచేందుకు ఈ ఫ్లెక్సీలతో నిరసన కార్యక్రమం తెలియజేస్తున్నామని, ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుని తక్షణమే లేఔట్ చేసి ఇళ్ల స్థలాలు అప్పగించకపోతే దీక్షలు చేపడతామని హెచ్చరించారు.